ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 31.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ వ్యాప్తంగా వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని , ఉష్ణోగ్రతలు పెరుగుతున్న క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. ఈరోజు మన్ కీ బాత్ 134వ సంచికలో దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

2. నదులు మన నాగరికత వృద్ధికి అసలైన ఆనవాళ్లు. నదులను సంరక్షించడం మనందరి బాధ్యత అని ప్రధానమంత్రి అన్నారు.

3. గత 12 ఏళ్ళలో మన దేశం సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దేశం నుంచి సాంకేతికత అందించే దేశంగా మారిందని శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు.

4. IPL క్రికెట్ ఫైనల్ ఈ రోజు ఆహ్మెదాబాద్ లో గుజరాత్ టైటాన్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్ల మధ్య కొంచం సేపట్లో ప్రారంభమవుతుంది.

**MKB:**

దేశ వ్యాప్తంగా వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని , ఉష్ణోగ్రతలు పెరుగుతున్న క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. ఈరోజు మన్ కీ బాత్ 134వ సంచికలో దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని, తగిన మంచినీటిని తాగుతూ, డీహైడ్రేషన్ కు గురి కాకుండా చూసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో వివిధ ప్రభుత్వ శాఖలు జారీ చేసిన మార్గ దర్శకాలను పాటించాలని మోదీ కోరారు.

బైట్ ... ఎండలు

ఫలరాజమైన మామిడి పండుకు ఎంతో ప్రత్యేకత ఉందని మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో దొరికే మామిడి పండ్లు ప్రపంచంలో మరెక్కడా లభించవని ప్రధానమంత్రి మన్ కీ బాత్ లో పేర్కొన్నారు. మామిడిపండ్లు , కాయలతో తయారు చేసే వివిధ రకాల పానీయాలు , వేసవి తాపాన్ని తగ్గించే పలు రకాల షర్బత్ ల గురించి ఆయన ప్రస్తావించారు.

బైట్ ... మామిడి

ఏక్ భారత్ - శ్రేష్ట్ భారత్ స్ఫూర్తిని ఈ పానీయాల రుచులు ఆవిష్కరిస్తాయని ఆయన అన్నారు. సూక్ష్మ స్థాయిలో మొదలైన ఒక చిన్న ప్రయత్నం భవిష్యత్తులో గొప్ప ఫలితాన్ని అందిస్తుందనడానికి తమిళనాడుకు చెందిన గిరిజా అమ్మ ప్రత్యక్ష ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. చెన్నైలోని గరోడియా హిందూ విద్యాలయంతో పాటు.. 15 పాఠశాలలను నిర్వహిస్తున్న గిరిజా అమ్మ సైనికుల కోసం ఒక్కో విద్యార్థి నుంచి ప్రతిరోజూ ఒక రూపాయి చొప్పున విరాళంగా సేకరించారని నరేంద్రమోదీ చెప్పారు. అలా సేకరించిన విరాళాల మొత్తంతో ఆమె తనకు 40 లక్షల రూపాయల చెక్కును అందజేశారని , సైనికుల సేవకు తమ వంతు సహకారం అందించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా మోదీ ప్రశంసించారు.

బైట్ ... గిరిజా అమ్మ, చెన్నై

దేశంలో క్రీడాభివృద్ధికి తగిన ప్రేరణాత్మకమైన సదుపాయాలు ఉండడం వల్ల క్రీడాకారులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. అథ్లెటిక్స్‌లో ఇటీవల రాంచీలో జరిగిన జాతీయ సీనియర్ ఫెడరేషన్ పోటీల్లో క్రీడాకారులు నాలుగు జాతీయ రికార్డులను నెలకొల్పడాన్ని నరేంద్ర మోదీ ప్రశంసించారు.

నదులు మన నాగరికత వృద్ధికి అసలైన ఆనవాళ్లు. నదులను సంరక్షించడం మనందరి బాధ్యత అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ లో అన్నారు. ఉత్తరప్రదేశ్ లో బస్తీకి

చెందిన ఆకాశ్ గుప్తా మనోరమ నదిని పరిశుభ్రం చేయడం గురించి ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఆకాశ్ గుప్తా తన స్నేహితులతో కలిసి ఆ నదిని శుభ్రం చేసి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారని మోదీ పేర్కొన్నారు.

బైట్ ... నది శుభ్రత ఆకాశ్ గుప్తా, ఉత్తరప్రదేశ్

భారతీయ వారసత్వాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత. దేశానికి సంబంధించిన అమూల్యమైన, అపురూపమైన చారిత్రక వారసత్వాన్ని భావి తరాలకు అందించడానికి మనం నిరంతరం కృషి చేయాలని ప్రధానమంత్రి అన్నారు. తాను ఇటీవల నెదర్లాండ్స్ పర్యటనకు వెళ్లిన సందర్భంలో ఆ దేశ ప్రభుత్వం తనకు చోళుల కాలం నాటి పురాతన రాగి ఫలకాలను తిరిగి అప్పగించారని, వాటిలో 21 పెద్ద, మూడు చిన్న రాగి ఫలకాలు ఉన్నాయని , అవి చోళ సామ్రాజ్య చారిత్రక చిహ్నాలుగా మనకు అందిన గొప్ప సంపద అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

బైట్ ... చోళ సామ్రాజ్య చారిత్రక చిహ్నాలు

మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది.

NSD

**JITENDRA--PODCAST-DD**

గడచిన 12 ఏళ్లలో భారతదేశం సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే స్థాయి నుండి సాంకేతికతకు నాయకత్వం వహించే స్థాయికి రూపాంతరం చెందిందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దూర్‌దర్శన్ న్యూస్‌తో జరిగిన ఒక పాడ్‌కాస్ట్ లో డాక్టర్ సింగ్ ఈరోజు మాట్లాడుతూ.. సరికొత్త అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో దేశం కీలక పాత్ర పోషిస్తోందని , తద్వారా ప్రపంచ ఆవిష్కరణల భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడుతోందని పేర్కొన్నారు.

NSD

**REV.-HP-ROAD-ACCIDENT**

హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లాలో ఒక వాహనం లోతైన లోయలో పడిపోయిన ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఏడుగురు పర్యాటకులతో పాటు ఆ వాహన డ్రైవర్ కూడా ఉన్నారు. మొన్న అర్ధరాత్రి సమయంలో మారుమూల చురా సబ్‌డివిజన్‌లోని బైరాగఢ్-సాచ్ పాస్-కిల్లర్ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. వారు తిరిగి రాకపోవడంతో హోటల్ యాజమాన్యం పోలీసులను అప్రమత్తం చేయగా , ఆ తర్వాత గాలింపు చర్యలు ప్రారంభించారు. అనంతరం లోయలో చాలా లోతుగా పడిపోయిన వాహనాన్ని అధికారులు గుర్తించారు.

NSD

**CBSE**

వివిధ ప్రభుత్వ సంస్థలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లకు చెందిన సైబర్ సెక్యూరిటీ నిపుణులైన ఒక నిపుణుల బృందాన్ని, 12వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం కోసం ఉపయోగించే తమ ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎమ్) విధానమైన 'ఆన్‌మార్క్' పోర్టల్‌ను సురక్షితం చేయడానికి రంగంలోకి దించినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) తెలిపింది. వ్యవస్థలోని లోపాలను గుర్తించి , నియంత్రించామని ఇతరత్రా దుర్వినియోగం అయ్యే బలహీనతలేవీ లేవని నిర్ధారించుకోవడానికి సమగ్ర సమీక్షను నిర్వహిస్తున్నట్లు సీబీఎస్ఈ తెలియజేసింది.

NSD

**EBOLA – RECOVERY:**

ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న ఎబోలా మహమ్మారికి కేంద్ర బిందువుగా ఉన్న తూర్పు డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని బునియా నగర పర్యటన సందర్భంగా , ఒక అరుదైన ఎబోలా వైరస్ రకం నుండి ఐదుగురు రోగులు పూర్తిగా కోలుకున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అధినేత ప్రకటించారు. ఇటూరి ప్రావిన్స్ రాజధాని అయిన బునియాలో కొత్త ఎబోలా చికిత్స కేంద్రాన్ని ప్రారంభిస్తూ డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఈ ప్రక్రియను వెల్లడించారు. ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో సమాజ భాగస్వామ్యం కీలక పాత్ర

పోషిస్తుందని కూడా ఆయన చెప్పారు. ప్రస్తుత వ్యాప్తి సమయంలో బుందిబుగ్యో ఎబోలా బారిన పడి, చికిత్స తర్వాత ప్రాణాలతో బయటపడినట్లు అధికారికంగా నమోదైన మొదటి కేసులు ఇవే కావడం గమనార్హం. తాజా అధికారిక గణాంకాల బట్టి ఈ వ్యాధి వ్యాప్తికి సంబంధించి 906 అనుమానిత కేసులు , 223 అనుమానిత మరణాలు నమోదయ్యాయి. పొరుగు దేశమైన ఉగాండాలో అధికారులు తొమ్మిది కేసులు ఒక మరణాన్ని ధృవీకరించారు. ఆరోగ్య సంరక్షణ సమన్వయంలో మెరుగుదల , అదనపు సహాయం అందినప్పటికీ , సహాయక చర్యల కంటే కూడా వైరస్ చాలా వేగంగా విస్తరిస్తోందని డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ హెచ్చరించింది.

NSD

**BADMINTON--SINGAPORE-OPEN-2026**

బ్యాడ్మింటన్‌లో భారత జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి , చిరాగ్ శెట్టి జోడీ ఈరోజు సింగపూర్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో ఈ జోడీ 18-21, 21-17, 21-16 తేడాతో ఇండోనేషియాకు చెందిన ముహమ్మద్ షోహిబుల్ ఫిక్రి , ఫజర్ అల్ఫియాన్ ద్వయంపై విజయం సాధించి, రెండేళ్లలో తమ మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. ఈ భారత జోడీ మే 2024లో థాయ్‌లాండ్ ఓపెన్‌ను గెలుచుకుంది.

NSD

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో, గుజరాత్ టైటాన్స్ డిఫెండింగ్ ఛాంపియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఈ సాయంత్రం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరగబోయే టైటిల్ పోరుకు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఇరు జట్లు తమ రెండో ఐపీఎల్ టైటిల్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. గుజరాత్ జట్టు గత సీజన్ అయిన 2022లో తమ తొలి ఐపీఎల్ కిరీటాన్ని గెలుచుకుంది.

NSD

**MANN KI BAAT**

Prime Minister Narendra Modi today lauded several citizens for their outstanding contributions to social causes, highlighting their inspiring initiatives and

achievements. Addressing the nation in his monthly radio programme Mann Ki Baat on Akashvani, Mr. Modi spoke about Saji Valasheril of Keralam, who runs a free swimming club that has helped more than fifteen thousand people learn swimming. He also highlighted the efforts of Akash Gupta from Basti in Uttar Pradesh, who launched a campaign to clean the Manorama River. Mr. Modi further shared the story of Balkrishna Aiya, a retired teacher from Goa, who worked to address water scarcity issues. He also praised educator Girija Amma of Tamil Nadu for her contribution to the welfare of soldiers.

[S/B- PM ON GIRIJA AMMA -28 SECS]

Highlighting India’s sporting achievements, Mr. Modi congratulated athletes Gurinder Veer Singh, Vishal T.K., Tejaswin Shankar, Dev Meena and Kuldeep Kumar for setting new national records at the National Senior Athletics Federation Competition held in Ranchi, Jharkhand.

Mr Modi also reflected on government's continuous efforts to preserve the country’s priceless cultural heritage. Expressing concern over the prevailing heatwave conditions, the Prime Minister urged people to follow official advisories and take precautions to stay safe. He also encouraged the consumption of traditional summer beverages.

Science and Technology Minister Dr. Jitendra Singh today said India has transformed from a technology follower to a technology leader over the past 12 years. Speaking in a podcast with Doordarshan News, Dr Singh said the country is playing an increasingly important role in the development of frontier technologies and helping shape the future of global innovation.

<><><>

In Himachal Pradesh, eight people lost their lives after their vehicle fell into a deep gorge in the Chamba district. The deceased include seven tourists from Chhattisgarh and the driver of the vehicle. The accident occurred on the Bairagarh-Sach Pass-Killar road in the remote Churah subdivision around midnight on Friday. When they failed to return, the hotel management alerted police, after which the search operation was initiated. Authorities later located the vehicle deep inside the gorge.

<><><>